ప్రజాశక్తి

మంగళవారం 1 జులై 2025 | 8 పేజీలు | చిత్తూరు

నేడు కుప్పంకు ముఖ్యమంత్రి రాక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా 1, 2 తేదీల్లో కుప్పంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా 1వ తేదీ మంగళవారం సాయంత్రం 5.20 గంటలకు శాంతిపురం మండలం తుమ్మిసిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుని సాయంత్రం 5.35 గంటలకు కడపల్లెలోని స్వగృహానికి చేరుకుంటారు. రెండవరోజు 2వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లె గ్రామంకు చేరుకుని ఇంటింటి పర్యటనలో పాల్గొంటారు అనంతరం ఉదయం 10.50 గంటలకు శాంతిపురం మండలం తుమ్మిసిలోని ఏపీ మోడెల్ స్కూల్‌కు చేరుకుని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1.55 గంటలకు కడపల్లిలోని స్వగృహానికి చేరుకుని మధాహ్నం 3.05 గంటలకు కుప్పం ఏరియా ఆసుపత్రికి చేరుకుని టాటా సంస్థ ద్వారా డిజిటల్ నెర్వే సెంటర్‌ను ప్రారంభించి సాయంత్రం 4.20 గంటలకు తుమ్మిసి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని బెంగళూరు తిరుగు ప్రయాణం అవుతారని కలెక్టర్ పేర్కొన్నారు.

సిఎం పర్యటనకు

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 1, 2 తేదీల్లో కుప్పం నియోజకవర్గ పరిధిలోని శాంతిపురం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్న సందర్భంగా చిత్తూరు జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం అధునాతన భద్రతా అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్ ప్రాంతం, బహిరంగ సభా ప్రాంగణం, ఇంటింటి పర్యటన జరగనున్న కాలనీలు, టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభ ప్రాంతం వంటి కీలక ప్రదేశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక చర్యలు, బారికేడింగ్, వైద్యసేవల సమకూర్పు, రూట్ మ్యాప్ లభ్యత, ట్రాఫిక్ నియంత్రణ, జనసామూహిక నియంత్రణ చర్యలపై పోలీసు అధికారులకు జిల్లాఎస్పీ అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇంటింటి పర్యటన చేయనున్న తిమ్మరాజుపల్లె గ్రామం, బహిరంగ సభ జరగనున్న ఏపీ మోడల్ స్కూల్, తుమ్మిశి నివాసం ఉండే కడపల్లె ప్రాంతంలో ప్రత్యేక భద్రతా ప్రాంతాలుగా గుర్తించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పోలీసులు ప్రతి స్థాయిలో సమన్వయంతో పని చేస్తూ అన్ని విభాగాలతో సమర్థవంతమైన ప్రణాళికను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఫైర్ సర్వీసులు, ఆరోగ్య సేవలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పోలీస్ బందోబస్తు, డ్రోన్ మానిటరింగ్, విఐపి మూమెంట్స్‌లో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

వైద్యో నారాయణో హరి.!

- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

వైద్యో నారాయణ హరి.. వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వారు పునర్జన్మనిస్తారు. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌పై వారు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేసి విపత్కర పరిస్థితుల్లో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా సేవలందించి లక్షలాది మందిని కాపాడారు అనేక మంది వైద్యులు.. కరోనా మహమ్మారి తర్వాత మరింత స్పష్టంగా వెలుగులోకి వచ్చిన వైద్యుల త్యాగాలు ఈ వేడుకకు ప్రత్యేకతను కల్పిస్తున్నాయి.

డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ వైద్యులు దినోత్సవం ప్రతి సంవత్సరం జులై 1వ తేదీన జరుపుకుంటారు. ఆయన ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1961లో ఆయనకు భారత రత్న లభించింది. భారత వైద్యరంగానికి మౌలిక నిర్మాణం వేసిన

డాక్టర్ సుధారాణి, డిఎం అండ్ హెచ్ఓ

వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. దేశవ్యాప్తంగా డాక్టర్‌డేను పురస్కరించుకొని ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, సీనియర్ వైద్యులకు సన్మానాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాల ద్వారా వైద్యవృత్తిని గౌరవించుకుంటారు. వైద్యుడిగా ఉండటం ఓ పెద్ద బాధ్యత. ప్రతీరోజూ మనపై భరోసా పెట్టే ప్రతి రోగికి మంచి చేయాలన్న తపన ఉండాలి. నేటి వేగవంతమైన ప్రపంచంలో కూడా వైద్యులు ప్రజల నమ్మకానికి నిలయంగా

2లో

(మొదటి పేజీ తరువాయి)

వైద్యో నారాయణో హరి.!

నిలుస్తున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లోనూ, ఆరోగ్య సమస్యల సమయంలోనూ వైద్యులు అందించే మద్దతు అమూల్యమైనది.

చిత్తూరు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పిహెచ్‌సీలు, యుపిహెచ్‌సీలు 63 వరకు ఉన్నాయి. వీటిలో 124 మంది వైద్యులు ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చేవారికి వైద్య సేవలందిస్తున్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న సిబ్బంది 1,600 మంది వివిధ రకాల హోదాల్లో వైద్యసేవలు అందించడం జరుగుతోంది. జాతీయ ఆరోగ్య కార్యాక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోంది. ప్రస్తుతం జాతీయ ఆరోగ్య కార్యక్రమం క్రింద ప్రతి వ్యక్తి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని రికార్డు చేసి భవిష్యత్తులో వారికి వచ్చే వ్యాధులు ఇతర రకాల జబ్బులకు వైద్య అందించే దిశగా సర్వే నిర్వహిస్తున్నాం. 24 గంటలు పని చేస్తున్న పిహెచ్‌సీల ద్వారా ఆయా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోంది. ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరుగుతోంది. 2025 డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కలించడం, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతోంది...

– డాక్టర్ సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

వైద్య వృత్తికి ఆదర్శం డాక్టరు బిసి.రాయ్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు. బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధి వైద్యులు డాక్టరు బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్). జూలై 1న జన్మించారు. యాదృశ్చికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుంచి దేవంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. డాక్టర్ రాయ్ 1882 జూలై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల బారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కలకత్తా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అద్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962, జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

రోగి వైద్యుని బంధం వాణిజ్య అంశం కాకూడదు

డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్యవృత్తిని సేవాదృక్పథం, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించడానికి కృషి చేయాలి. నాడు రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించేవారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి చూస్తున్నారు. వైద్యం వ్యాపారమైపోయింది. వైద్యుడు– రోగి సంబంధం వాణిజ్య అంశంగా తయారైంది. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆర్యోగం బాగా లేకపోతే అన్నీ వృథానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల అధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు డబ్బులు ఖర్చు చేసేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు పెద్ద పీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్ని శోధించి రోగానికి కారణాలేమిటో ఖచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. స్పెషలైజేషన్స్ బాగా పెరిగిపోయాయి. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు పెరుగుతున్నాయి. ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మరుగునపడ్డాయి. మరోవైపు కుటుంబ వైద్యులు కనుమరుగవుతున్నారు. రోగికి, వైద్యునికి మధ్య అంతరం పెరుగుతోంది. అలాగే వైద్యంలో ఆధునీకరణ ఫలితాలు, నూతన ఆవిష్కరణలు, సామాన్యులకు అందడం లేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్యరంగాన్నీ బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు. ఈ రంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అమలవుతోంది. వైద్య విద్యాబ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యతనిస్తున్నాయి. డబ్బున్నవారికి, డబ్బులొచ్చే జబ్బులకూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. డబ్బులేనోళ్లకూ, డబ్బులు రాని జబ్బులకూ వైద్యం దూరమైపోతోంది. అనేక సమస్యలు వైద్యరంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్యరంగంలో అభివృద్ధిని రెండు ఫార్ములాలుగా చూడొచ్చు. మంచి చెడు రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైద్యులకు వందనం

ప్రపంచం యావత్తూ ఇపుడు వైద్యులవైపు చూస్తోంది. రకరకాలుగా ప్రజల్ని పీడించిన కోవిడ్-19 మహమ్మారి బారి నుంచి తమను రక్షించింది వైద్యులేనని సమాజం నమ్మింది. సునామిలా ప్రపంచాన్ని చుట్టేసి అతలాకుతలం చేసిన కరోనా బాధితులకు ముందు వరుసలో ఉండి వైద్యసేవలు అందించిన వైద్యులకు శిరస్సు వంచి మోకరిల్లింది. మృత్యువు అంచుల్లోకి వెళ్లుతున్న ప్రజలకు తమ చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించిన వైద్యులను దేవుళ్లుగా కొలుస్తోంది. కరోనా నుంచి మానవాళిని రక్షించేందుకు తమ జీవితాలను సైతం ఫణంగా పెడుతున్న వారికి చేతులెత్తి మొక్కుతోంది. . వైద్యో నారాయణ హరి అన్నది అందుకే అని ప్రతి ఒకరూ భావిస్తున్నారు. వైద్యులు మీకు వందనం... జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా వారి సేవలను మననం చేసుకోవడం మన కర్తవ్యం. ప్రముఖ వైద్యుడు, స్వతంత్ర్య సమరయోధులు డాక్టరు బిసి రాయ్ జన్మదినం సందర్భంగా డాక్టర్స్ దేను జరుపుకుంటున్నాం..

ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించొద్దు

నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, ప్రజల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించరాదని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ నగరపాలక ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులకు స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికులతో సోమవారం కమిషనర్ ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగించే అధికారం ఎవరికీ లేదని.. ప్రాథమిక అవసరాలైన నీటి సరఫరా, వీధిదీపాలు వంటి సౌకర్యాలను నిలుపుదల చేసే చర్యలను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అసౌకర్యం కలగని రీతిలో నిరసన తెలుపవచ్చు అని, ప్రజల హక్కులకు భంగం కలిగించని ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలన్నారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు, సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిత్తూరు 1వ పట్టణ సీఐ మహేశ్వర్, ఎంఈ వెంకట రామిరెడ్డి, ఎఈ లోకేష్, ఇంజనీరింగ్ విభాగం కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

జిల్లా కోర్టుకు హాజరైన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి- కుప్పం రూరల్: చిత్తూరు జిల్లా న్యాయస్థానంలో కుప్పం తెలుగు తమ్ముళ్లు సోమవారం హాజరయ్యారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి మాట్లాడుతూ గత వైసిపి హయాంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రజాసమస్యలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో కుప్పం శాసనసభ్యులుగా బాబు సొంత నియోజకవర్గ పర్యటనను సైతం ఆనాటి అధికార పార్టీ అడ్డుకోవడం జరిగిందన్నారు. ఆనాటి అధికార పార్టీ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడినందుకు నియోజకవర్గంలోని ముఖ్యనాయకుల పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినట్టు తెలిపారు. అయితే చట్టాలపై నమ్మకంతో న్యాయస్థానానికి హాజరవుతున్నట్టు తెలిపారు. త్వరలో తమకు న్యాయం జరుగుతుందన్న దృఢ సంకల్పం వ్యక్తపరిచారు. దేవస్థానానికి హాజరు అయిన వారిలో మాజీ శాసన మండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ జడ్పీటీసీ మునస్వామి, నాయకులు జాకీర్, మంజు, ముకేశ్, మునెప్ప, తదితరులు ఉన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ.... ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని, గుడుపల్లి

దారి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని మేలు మాయి క్రాస్ వద్ద గుండ్లపల్లి, కొత్తపల్లి గ్రామాలకు వెళ్లే దారిని స్థానికులు తన సొంత భూమి అని దారిని మూసివేయడంతో గత నెల రోజులుగా ఈ రెండు గ్రామాలకు వెళ్లడానికి దారి లేక తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో సోమవారం రెండు గ్రామాల వారు రోడ్డుపై బైఠాయించి నిరసనలు వ్యక్తం చేశారు. వెంటనే తమ గ్రామాలకు దారి కల్పించాలని నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న చేయి సిఐ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ భూమిని ఆక్రమించుకున్న వారితో మాట్లాడి ఎట్టకేలకు దారి కల్పించడంతో ఇరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ దారి తమ పూర్వీకుల నుంచి తమ గ్రామాలకు ఉండేదని ఈ దారిగుండా బస్సులు కూడా రాకపోకలు ఉండేవని ఉద్దేశపూర్వకంగానే దారికి అడ్డుకుట్ట వేశారని గ్రామస్తులు అన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
వైద్యులకు మరియు సిబ్బందికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

పి. కుమారి
పిఎంపి, తూగుండ్రం.

స్కూళ్ల విలీనంపై తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి కార్వేటినగరం: ప్రభుత్వం స్కూళ్లను క్లస్టర్ల పేరుతో విలీనం చేయడం సరికాదని, తమ పిల్లలను దూరంగా ఉన్న స్కూళ్లకు పంపలేమని గొల్లకండ్రిగ, కొటార్వేడు ప్రాథమిక పాఠశాల వద్ద సోమవారం పిల్లలతో కలసి తల్లిదండ్రులు నిరసనకు దిగారు. గొల్లకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో 22 మంది, కొటార్వేడు పాఠశాలలో 24 మంది విద్యార్థులుండగా వీరిని సుమారు రెండు నుంచి మూడు కిలో మీటరు దూరంలో ఉన్న కే.ఎం.పురం, కొటార్వేడు దళితవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం సరికాదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో అధికారుల పర్యవేక్షణ లోపంతోనే విలీనం చేయడానికి మ్యాపింగ్ చేసినట్లుందని చిన్నారుల తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. కొటార్వేడు గ్రామం నుంచి రోడ్డుపై ఉన్న కొటార్వేడు దళితవాడలో ఉన్న పాఠశాలకు వెళ్లాలంటే కష్టతరమని తెలిపారు. చిన్నపాటి వర్షాలకు కూడా కొటార్వేడు చెరువు మొరవ పొంగిపొర్లుతుందని దీంతో ఉపాధ్యాయులే విధులకు అతి కష్టం మీద హాజరు కావాల్సి ఉంటుందని అలాంటి చిన్నారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అలాగే రెండు కిలో మీటర్ దూరంలో ఉన్న కేఎం పురం పాఠశాలలకు వెళ్లాలన్నా రెడ్డి చెరువు మొరవ పారుతుందని ఎటు వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పదన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో పేదవిద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. సుమారు 50 ఏళ్లుగా ఉంటున్న గొలకంబడిక పాఠశాలను కేఎం.పాఠశాలలో విలీనం చేసి పిల్లలను రెండు కిలోమీటర్ల దూరం వరకు నడిపిస్తున్నారని ఇది మంచి కాదని హెచ్చరించారు. ఇలాంటి ఉన్నత అధికారులు స్పందించి విలీనం చేసిన పాఠశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిశీలించాలని, అదే విధంగా పర్యవేక్షణ లేకుండా సుదూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు విలీనం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గతం 5 సంవత్సర కాలంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనలు ఏర్పడలేదని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి పూర్వవైభవం తీసుకొచ్చిన ఘనత కూడా జగనన్నదేనని తెలిపారు. ఈ క్రమంలో భాగంగా బయట ఊరుబడి వద్దు. మన ఊరుబడి ముద్దు, మన ఊరు.. మన బడి అనే నినాదాలతో కూడి ప్లకార్డులతో విద్యార్థుల తల్లితండ్రులు నిరసనకు దిగారు.

డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనం

యువకుడు మృతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అదుపుతప్పి ద్విచక్ర వాహనం డివైడర్ను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని పాలేరు సమీపంలో చోటు చేసుకున్నది .పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన కెసిహల్లి, సెల్వరాజ్ కుమారుడు జయకరన్ 37 ద్విచక్ర వాహనంలో బెంగుళూరు నుండి చిత్తూరుకు వెళుతూ ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొన్నాడు ఈ సంఘటనలో అతనికి తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు శవ పంచనామా కోసం బంగారు పాల్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ట పోలీసులు తెలిపారు

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బంగారుపాళ్యం మండలంలోని పాలేరు పంచాయతీ శేషాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు రమేష్ (45) పెళ్లి కాలేదని మనస్థాపానికి గురై మామిడి తోపులో మామిడి చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. సోమవారం మామిడికు వెళ్లిన యజమాని చెట్టుకు వేలాడుతున్న రమేష్‌ను చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పైప్లైన్ లీకేజీతో తాగునీరు వృథా

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ గన్నావారిపల్లె గ్రామంలో రక్షిత మంచినీటి బోరు నుండి సరఫరా అవుతున్న తాగునీరు పైప్ లైన్ పగిలిపోవడంతో వృధాగా రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. నెల రోజులుగా పైప్ లైన్ పగిలిపోయి తాగునీరు వృధా అవుతున్నా పంచాయతీ వారు పట్టించుకోవడం లేదని ఈ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. డైరెక్ట్ పంపింగ్ ద్వారా తాగునీరు ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నారని బోరు మోటారు వదలగానే పైప్‌లైన్ పగిలిపోయిన చోట నీరు వృధాగా పోతూ 9 కుటుంబాల వారికి కలుషిత నీరు అందుతోందని ఆరోపిస్తున్నారు. సమస్య పరిష్కరించి పైప్‌లైన్ లీకేజీ అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిలను కలిసిన అనిల్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కాంగ్రెస్ నాయకులు బిజే.అనిల్ సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తల స్థితిగతుల గురించి వివరించారు. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

ఈసెట్ కౌన్సెలింగ్‌పై జగన్ ప్రకటన హాస్యాస్పదం

టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు త్యాగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు సి.ఆర్ రాజన్, చిత్తూరు డిసిసి బ్యాంక్ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. చిత్తూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు సి.ఆర్.రాజన్ విలేకరులతో మాట్లాడుతూ ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు త్యాగరాజు మాట్లాడుతూ గతంలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో జగన్‌కు తెలియదు అని, వైసీపీ హయాంలో ఈసెట్ కౌన్సెలింగ్ 2022లో సెప్టెంబరులో జరిగిందని, 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరం జులై మూడో వారంలోపు ఈసెట్ కౌన్సెలింగ్ పూర్తిచేస్తారని, ఇదివరకే విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్పడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో విద్యారంగం నాశనమైందని, జగన్ అస్తవ్యస్తం చేసిన విద్యావ్యవస్థను గాడిన పెడుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయచంద్ర నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభు తేజ, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు ఉపాధ్యక్షులు గోకుల్, చిత్తూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

సింగల్ విండో ఛైర్మన్‌ను సత్కరించిన చల్లా బాబు

ప్రజాశక్తి - రొంపిచర్ల: పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల సింగల్ విండో ఛైర్మన్‌గా ఎన్నికైన బందార్లపల్లి రఘునాథరెడ్డి, డైరెక్టర్లు ముమ్మారెడ్డి శివారెడ్డి, సూరిశెట్టి సురేంద్రని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఎంపికైన వారు తమకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన చల్లా రామచంద్రారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి తగిన ఫలితం దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.ఇబ్రహీం ఖాన్, ఓబులేశ్వర్‌రెడ్డి, మదనమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పలమనేరు: ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశ్యంతో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సమన్వయ కమిటీ సభ్యులతో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటి వరకు ప్రజలకు చేసిన సంక్షేమం అభివృద్ధిపై గ్రామ స్థాయిలోని ప్రజలకు తెలియజేయడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందుకోసం కుటుంబ సాధికారిక సభ్యులుగా ఉన్న వారు బాధ్యత తీసుకొని పార్టీ రూపొందించిన ఫార్మట్ ప్రకారం వివరాలను పొందుపరచాల్సి ఉంటుందన్నారు. ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యంమని, కాబట్టి పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు తప్పక అందేలా చూడాలన్నారు. బూత్ లెవల్ స్థాయిలో కనీసం రోజుకు 50 కుటుంబాలకు తగ్గకుండా ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని వి.కోట మండలంలోని కొంగాటం పంచాయతీ నుంచి ఈనెల 2న ప్రారంభించి ఏక కాలంలో అన్ని మండలాల్లో విజయవంతంగా సాగేలా చూడాలని కోరారు. సీనియర్ నాయకులు ఆర్వీ బాలాజీ, విజయ భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, ఆనంద, నాగరాజు రెడ్డి, కుట్టి, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, రాంబాబు పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDL.
DISTRICT JUDGE OF CHITTOOR
O.S.NO 32 OF 2024
Between: - ...Plaintiff
D.V.Giri
And: -
D. Jayasankar ...Defendant
NOTICE TO DEFENDANT
To
D. Jayasankar
S/o D. Gurunadham Chetty,
Aged about 49 years Hindu, Business,
Shop & House, situated at
Door No.16-591,Vepamanu Street,
Chittoor Town & District
Please take notice that the above said matter is stands posted on **17-07-2025 at about 10-30 A.M** for your appearance hence you are requested to appear before above said Hon'ble court on the above said date file your objections if any either in person or through an Advocate or otherwise the matter will be decided ex-party.
BY ORDER OF THE COURT.
30.06.2025
P.V.CHAKARAVARTHY REDDY
ADVOCATE,CHITTOOR
CELL: 9989653693

IN THE COURT OF THE I ADDL.
DISTRICT JUDGE OF CHITTOOR
I.A.No. 47 of 2024
O.S.NO 32 OF 2024
Between: - ...Petitioner/Plaintiff
D.V.Giri
And: -
D. Jayasankar ...Respondet/Defendant
NOTICE TO RESPONDENT
To
D. Jayasankar
S/o D. Gurunadham Chetty,
Aged about 49 years Hindu, Business,
Shop & House, situated at
Door No.16-591,Vepamanu Street,
Chittoor Town & District
Please take notice that the above said matter is stands posted on **17-07-2025 at about 10-30 A.M** for your appearance hence you are requested to appear before above said Hon'ble court on the above said date file your objections if any either in person or through an Advocate or otherwise the matter will be decided ex-party.
BY ORDER OF THE COURT.
30.06.2025
P.V.CHAKARAVARTHY REDDY
ADVOCATE,CHITTOOR
CELL: 9989653693

వరసిద్ధుని దర్శించుకున్న మంత్రి

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని రాష్ట్ర ఎక్సైజ్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఏఈవో రవీంద్రబాబు వారికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మంత్రి కుటుంబం స్వామివారిని దర్శించుకుని స్వామివారి అభిషేకసేవలో పాల్గొన్నారు. వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట సూపరింటెండెంట్ కోదండపాణి, చిత్తూరు ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు ఉన్నారు.

మంత్రికి స్వామి వారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయాధికారులు

'డిజిటల్ నర్స్' సేవలను సద్వినియోగం చేసుకోండి



డిజిటల్ నర్స్ సెంటర్లను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- కుప్పం రూరల్

టాటా సంస్థ వారు ప్రారంభించనున్న డిజిటల్ నర్స్ సిస్టం సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్టేట్ కమిషనర్ వీరపాండ్యన్ సూచించారు. సోమవారం ఆయన రాష్ట్ర వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెస్సీ ఐటీ మేనేజర్, చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలిలతో కలిసి కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు టాటా గ్రూపు వారు ఏర్పాటు చేసిన డిజిటల్ నర్స్ కేంద్రాలను పరిశీలించి, వాటి పనితీరును వివరిస్తూ, అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో టాటా సంస్థ వారు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి డిజిటల్ నర్స్ సెంటర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తప్పకుండా అభ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సేవల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, గుండెజబ్బులు, క్యాన్సర్లు, థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా డిజిటల్ నర్స్ సెంటర్లను ప్రారంభించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్ పూజిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- వెదురుకుప్పం

జిల్లాలో మామిడి గుజ్జు పరిశ్రమలు మామిడి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, రోజుల తరబడి ఫ్యాక్టరీల వద్ద రైతులు పడగాపులు కాస్తున్న పరిస్థితి ఉన్నా టోకెన్లు ఇవ్వడం లేదని, రైతులకు సరైన సమాధానం కూడా చెప్పకుండా బోర్డులు పెట్టడం ఏమిటి అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ పక్వానికి వచ్చిన కాయలనే దింపాలని అధికారులు ఒక పక్క చెబుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో మామిడి పక్వానికి వచ్చినా తోటలోనే రాలిపోతున్న పరిశ్రమ యాజమాన్యాలు కటింగ్‌కు అవకాశం ఇవ్వడం లేదని దీంతో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. మామిడికి ఎంతో కొంత లాభం వస్తుందని పరిశ్రమల వద్దకు తీసుకెళ్లిన రోజుల తరబడి ట్రాక్టర్‌లోనే కాయలు ఉండడంతో మాగిపోయి కుళ్ళిపోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి గుజ్జు యాజమాన్యాలు ఉద్దేశపూర్వకంగానే రైతులు దగ్గర సరుకు తీసుకోవడం లేదని, సిండకేట్‌గా మారి కేవలం రూ.2,3లు మాత్రమే ధర అంటూ బెదిరింపులకు దిగుతున్నారని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని చెబుతున్నా పరిశ్రమల యాజమాన్యం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు మొదట్లో హడావిడి చేసినా ఇప్పుడు చేతులు ఎత్తేసిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

చర్మవ్యాధులతో చాలా జాగ్రత్త

స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ మధుసూదన్ రావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చర్మవ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ రావు సూచించారు. కాలానుగుణంగా శరీరం పట్ల జాగ్రత్తలు తీసుకుంటే చర్మం పదికాలాలు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. వర్షాకాలం, చలికాలంలో ప్రధానంగా చర్మ సమస్యలు తలెత్తుతాయని ఆయన తెలిపారు. తేమ తగ్గడం, చర్మం పొడిబారడం, దురద, పగుళ్లు, చల్లటి, పొడి గాలుల కారణంగా చర్మం సహజమైన రక్షణ పొర దెబ్బతింటుందని అన్నారు. వర్షాకాలంలో అధిక తేమ కారణంగా బ్యాక్టీరియా, ఫంగస్ వంటివి పెరిగి చర్మ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనీ, చర్మం జిగటగా మారి మొటిమలు, దద్దుర్లు, దురదలాంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. అదేవిధంగా సొరియాసిస్ వంటి చర్మ వ్యాధులు చలికాలంలో తీవ్రతరం కావచ్చునీ, వీటైనన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల చర్మ సమస్యల నుండి బయటపడొచ్చని సూచించారు.

చర్మ సమస్యల నివారణా చిట్కాలు:

- చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచడానికి మాయిశ్చరైజర్లను, నూనెలను (కొబ్బరి నూనె, గ్లిజరిన్) క్రమం తప్పకుండా ఉపయోగించాలి.
- పుష్కలంగా నీరు తాగాలి. శరీరానికి తేమను అందించే ఆహారాలను తీసుకోవాలి.
- చర్మం సహజ తేమను కాపాడటానికి సున్నితమైన క్లెన్సర్లను వాడాలి.
- సూర్యరశ్మి నుంచి రక్షణ పొందే దుస్తులు వినియోగించాలి.



కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మున్సిపల్ ఇంజనీరింగ్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు

ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మెలకు మద్దతు తెలిపిన వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించుకోవడం దారుణమని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు అన్నారు. సోమవారం 8వ రోజు చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమ్మెకు గంగరాజు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్ కార్మికులు స్ట్రీట్ లైట్లు, వాటర్ వర్క్స్, టౌన్ ప్లానింగ్‌లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని, హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తామని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, మీరు చెప్పిన హామీలనే అడుగుతున్నారని దీనికి ఎందుకు మీనవేషాలు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంపు నిర్ణయం చేస్తే ఆగ మేఘాలతో అమలు అవుతాయని, మరి నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ ప్రతిష్ట కాపాడుతున్న కార్మికుల పట్ల ఎందుకు నిర్లక్ష్యత వహిస్తున్నారని ప్రశ్నించారు. కార్మికుల పక్షపాతి అని చెప్పుకునే పాలకులు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా పక్షపాతి ఎలా అవుతారని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఎనిమిది రోజులు పాటు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చర్చలకు పిలిచి సాధ్యసాధ్యాలను కూడా మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రజా ఆగ్రహం కాకముందే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికే కార్పొరేషన్లు మున్సిపాలిటీలు అంధకారంలోకి వెళ్లాయని నేటి నుంచి వాటర్ బంద్ అవుతుందని ఇదేదో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చేయడం లేదని, నిరంతర ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులకు ప్రజలందరూ కూడా మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్చలు ఆహ్వానించి సమ్మెను విరమింప చేసే విధంగా వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. యూనియన్ అధ్యక్షుడు శరవణ, ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

కార్మికులను సత్కరించిన నగర మేయర్ ఎస్.అముద

పదవీ విరమణ పొందిన కార్మికులను సత్కరిస్తున్న మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి మేయర్ ఎస్.అముద చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన నలుగురు పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం సోమవారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పదవీ విరమణ అనంతరం వారు సంతోషంగా, ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చెందిన ఎం.గంగరాజు, పి.యశోదమ్మ, యు.సుజాత, కె.విజయమ్మలను పూలమాలు శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ పి.లోకేష్, ఏఐటీయూసీ నాయకులు నాగరాజ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పలమనేరులో మొట్టమొదటిసారిగా అత్యాధునిక ఐ.వి.ఎఫ్. సెంటర్
SHIFA
WE CARE I.V.F CENTER
FERTILITY CENTER & MULTISPECIALITY HOSPITAL
వి కేర్ ఐ.వి.ఎఫ్. సెంటర్
11-458,MBT Road, Near Rambabu Circle, PALAMANER-517408
టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్
సంతాన సాఫల్య కేంద్రం
TEST TUBE BABY CENTER
తల్లిదండ్రులుగా మారాలన్న ప్రతి భార్యభర్తల కోరిక ఇప్పుడు నిజం చేసుకోండి
పెద్ద పట్టణాలకు వెళ్లవలసిన అవసరం లేకేండా సంతాన సాఫల్యతకు సంబంధించిన
అన్ని రకాల చికిత్సా పద్ధతులు పరీక్షలు మరియు సౌకర్యాలు ఈ కేంద్రంలో లభించును
- IVF రంగంలో దంపతుల సమస్యలను బట్టి ప్రత్యేక పద్ధతిలో మొదటి ప్రయత్నంలోనే ప్రయత్నం సాధించే ప్రయత్నం
- ఐ.యు.ఐ మరియు ఐ.యు.ఐ డోనార్ (IUI) • ఐవిఎఫ్ (IVF) • ఐ.సి.ఎస్.ఐ(ICSI)
- ఎంబ్రియో ఫ్రీజింగ్ (Embryo Freezing) • వీర్యకణాల ఫ్రీజింగ్ (Sperm Freezing)
- వీర్యకణాలు లోపం ఉన్నవారికి చికిత్స
- డోనార్ ఎగ్ ఫ్రీజింగ్ మరియు డోనార్ వీర్యకణాల ఫ్రీజింగ్ (Donar Egg Freezing & Sperm Freezing)
ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే వి కేర్ ఐ.వి.ఎఫ్ సెంటర్ ద్వారా ఇప్పటి వరకూ 80 నుంచి 90 శాతం ఫలితాలు (Success Rate) సాధించిన ఏకైక సంస్థ
డా॥ యస్.అంజుమున్నీసా M.B.B.S.,M.D.,DNB(Gyne),PGIMER(Chandigarh) INFERTILITY SPECIALIST
For Details Contact 7997227726 9346724170
డా॥ యస్.ఖలీలుల్లా M.B.B.S.,M.S(ENT-HNS), Ex-GMCH,Chandigarh Prof & HOD, Apollo Medical College,Chittoor

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ రామలక్ష్మి నర్సింగ్ హోం
SINCE 1982
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా???
అయితే డా॥ నిరంజన్ గారిని సంప్రదించండి.
ఎసిడిటి, అల్సర్ · పిత్తాశయంలో రాళ్లు · మలబద్ధకం · అన్ని రకాల హెర్నియాలు
పైల్స్ (మొలలు) · కిడ్నీలలో రాళ్లు · ప్రొస్టేట్ గ్రంధి · అపెండిసైటిస్ · హైడ్రోసీల్
డా॥ నిరంజన్ రెడ్డి M.S., FMAS., PDCC., FAGE.,
24/7 Emergency Service
17-434, లక్ష్మి కాంప్లెక్స్ సుందరయ్యర్ వీధి చిత్తూరు - 517001
Ph: 08572 - 228885, Cell:83320 70596
చిత్తూరు పట్టణంలో మొదటి సంతాన సాఫల్యకేంద్రం
డా॥ రామలక్ష్మి ఫర్టిలిటి (IVF) సెంటర్
టెస్ట్ ట్యూబ్ బేబీ (IVF) సెంటర్
మతృత్వం ఓ మాధుర్యం!
సంతానం ఓ సౌభాగ్యం!!
సంతానం కోసం మీ ప్రయత్నంలో సత్ఫలితమే సంకల్పంగా...
Ph: 08572 - 228885, Cell:83320 70596
17-434, లక్ష్మి కాంప్లెక్స్ సుందరయ్యర్ వీధి చిత్తూరు - 517001
డాక్టర్ కె.రామలక్ష్మి, M.B.B.S
డాక్టర్ సి. నిరంజన్ రెడ్డి, M.B.B.S., M.S., F.M.A.S., PDCC, FAGE., ల్యాపరోస్కోపిక్ సర్జన్
డాక్టర్ పి.రోజాప్రియ, M.B.B.S, DGO.,

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ....
ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తెలుపుతూ... మీ...
డా॥ వంశీకృష్ణ
గవర్నమెంట్ హాస్పిటల్, శాంతిపురం మండలం,
చిత్తూరు జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Babu Hospitals బాబు హాస్పిటల్స్ SINCE 1978
#2-1254/1, Nalanda Nagar, Road No.1, Near Trends, Kongareddy Palli, Chittoor.
చిత్తూరు పట్టణంలో మొట్టమొదటి సారిగా ఆరోగ్యశ్రీ సేవలు
ఆర్థోపెడిక్స్: వెన్నుముక శస్త్రచికిత్సలు చేయబడును, కీళ్లమార్పిడి శస్త్రచికిత్స
జనరల్ సర్జరీ: ల్యాప్రోస్కోపి ఆపరేషన్స్ (కీ హోల్) అపెండిక్స్, హెర్నియా, పైల్స్ (మొలలు), ఫిస్టులా
అబ్స్టెట్రిక్స్ & గైనకాలజీ: ప్రసూతి వైద్యం, సుఖ ప్రసవం, సిజేరియన్ ఆపరేషన్స్, స్త్రీ సంబంధ వ్యాధుల చికిత్స, ల్యాప్రోస్కోపిక్ హిస్టరెక్టమి, ల్యాప్రోస్కోపిక్ ట్యూబెక్టమి, సంతాన సాఫల్య కేంద్రం
పిడియాట్రిక్స్: 24X7 చిన్న పిల్లలకు చికిత్సలు, NICU పుట్టిన పిల్లలకు అత్యవసర చికిత్స, PICU చిన్నపిల్లల అత్యవసర చికిత్స, చిన్నపిల్లలకు అన్నిరకముల టీకాలు మరియు రక్తపరీక్షలు
SPECIALITIES: ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, డయాబిటాలజీ, పిడియాట్రిక్స్
FACILITIES: ఆపరేషన్ థియేటర్, డెలివరీ రూము, అల్ట్రాసౌండ్ స్కానింగ్, X- RAY, PHARMACY, AMBULANCE, LAB, అడ్మిషన్ సౌకర్యము (ఎ/సి గదులు, జనరల్ వార్డు డీలక్స్ రూములు) ఐసియు
మోకాళ్ళ మార్పిడి (Knee Replacement) అతి తక్కువ ధరకు చేయబడును.
Emergency / Accident మరియు Fracture కేసులు 24 గంటల సర్వీస్ కలదు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న సహచర వైద్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్ డి. విజయచంద్ర, యం.బి.బి.యస్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-1 బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.
డాక్టర్ జె. షాలిని, యం.బి.బి.యస్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -2 బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.

తొలిదశలో ఆస్పత్రికి రావడమే కీలకం

అంకాలజీ సర్జన్ డాక్టర్ వి.ధర్మేంద్ర కుమార్

రోగులు ఆస్పత్రికి ఏ దశలో వస్తున్నారన్నదే క్యాన్సర్ చికిత్సలో అత్యంత కీలకమని విజయవాడ మణిపాల్ ఆస్పత్రి అంకాలజీ సర్జన్, రోబటిక్ సర్జరీ నిపుణులు డాక్ట్ వి. ధర్మేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన వివరించారు. 'ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆస్పత్రికి వచ్చి అవసరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మొదటి దశలోనే ఆస్పత్రికి వస్తే 80 నుండి 90శాతం వరకు క్యాన్సర్ నయం అయ్యే అవకాశం ఉంది. రెండవ దశలో వస్తే 70 నుండి 80శాతం వరకే నయం అయ్యే అవకాశం ఉంది. 3 వ దశలో ఇది 40నుండి 50 శాతానికి తగ్గుతుంది. అదే నాల్గవ దశకు వ్యాధి చేరుకుంటే కొద్దిమందికి మాత్రమే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'దీనిని బట్టే రోగి సకాలంలో ఆస్పత్రికి రావడం అనేది ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు' అని డాక్టర్ ధర్మేంద్ర కుమార్ అన్నారు. ఇంటర్వ్యూ పూర్తి వివరాలు

ప్రశ్న: కేన్సర్ అంటే ఏమిటి?

జవాబు: కేన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, వేగంగా పెరిగి, అవాంఛనీయంగా శరీర అవయవాలను ఆక్రమించి, వాటి పనితీరును దెబ్బతీసే తీవ్రమైన వ్యాధి. సాధారణంగా శరీర కణాలు పుట్టి, పనిచేసి, మరణిస్తాయి. కానీ కొన్ని కణాలు అలా చనిపోకుండా, నియంత్రణ తప్పి, వేగంగా పెరుగుతూ క్యాన్సర్ కణితిగా మారతాయి. ఇవి పుట్టిన చోట మాత్రమే కాకుండా, రక్తం ద్వారా లేదా లింఫ్ వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, అక్కడ కూడా ప్రభావం చూపుతాయి.

ప్ర: కేన్సర్ వచ్చే కారణాలు ఏమిటి?

జ: కేన్సర్ రావడానికి ఒక కారణం అంటూ లేదు. కుటుంబంలో అప్పటికే క్యాన్సర్ ఉంటే, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే అవకాశం ఉంది. ఆహారం, జీవనశైలి అలవాట్లు, (పొగత్రాగడం, మద్యపానం,) ప్రమాదకర రసాయనాలు, అధిక రేడియేషన్ వచ్చే ప్రాంతాల్లో ఉండటం, కొన్ని రకాల వైరస్‌లు (హెచ్‌పివి హెపటైటిస్ బి, సి), కొన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాయామ లోపం వంటివి కూడా క్యాన్సర్‌కు కారణం కావచ్చు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను నివారించే అవకాశమూ ఉంది.

ప్ర: మనదేశంలో ఎక్కువగా కనిపించే కేన్సర్లు ఏవి?

జ: ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతంలో కడుపు, పేగు, అన్నవాహిక కేన్సర్ అధికంగా కనపడతాయి. ఇక్కడి ప్రజలు పులుపు, కారం,మసాల వంటలతో పాటు ఊరగాయ పచ్చళ్లు ఎక్కువగా తినడం దీనికి కారణం. జీవనశైలి కూడా కొంత కారణం, అలాగే పురుషులలో ఎక్కువగా ఊపిరితిత్తులు, నోటి, ప్రోస్టేట్ కేన్సర్ కనిపిస్తున్నాయి. . స్త్రీలలో రొమ్ము కేన్సర్ అత్యధికంగా ఉంటోంది. దాని తర్వాత గర్భాశయ, అండాశయ కేన్సర్లు ఉన్నాయి.

ప్ర : కేన్సర్‌ను ఎలా గుర్తించాలి?

జ : ప్రతి కేన్సర్‌కు వేర్వేరు లక్షణాలు ఉంటాయి. మెదడు కేన్సర్‌కు తరచూ తలనొప్పి, ఫిట్స్, జ్ఞాపకశక్తి కోల్పోవడం కనిపిస్తాయి. నోటి కేన్సర్‌కు నోటి పుండ్లు, రక్తస్రావం, మెడలో గడ్డలు, దంతాల మధ్య వాపు వస్తుంది. రొమ్ము కేన్సర్‌లో గడ్డలు, చనుమొన దగ్గర రక్తస్రావం, రొమ్ము ఆకారంలో మార్పు కనిపిస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో దగ్గు, ఛాతీ నొప్పి, శ్వాసకష్టాలు ఉంటాయి. కాలేయ క్యాన్సర్‌లో జాండీస్, ఆకలిలేకపోవడం, వాంతులు, పొట్ట ఉబ్బిపోవడం కనిపిస్తుంది. ఎముక కేన్సర్‌కు ఎముకల్లో వాపు, నొప్పి లక్షణాలు ఉంటాయి. బ్లడ్ క్యాన్సర్‌కు చేతుల మీద మచ్చలు, గడ్డలు, వాపులు, రక్తం పోవడం, చిగుళ్ల నుండి రక్తస్రావం తదితర లక్షణాలు కనిపిస్తాయి. పేగు కేన్సర్‌కు మలం నుండి రక్తం పడటం, మల విసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండటం, కడుపునొప్పి, ఉబ్బసం వంటివి కనపడతాయి.గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లలో రక్తస్రావం (కలయిక తరువాత, రుతుస్రావాల మధ్య) వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించగానే కేన్సర్ ఉన్నట్లు కాదు. కానీ, ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాల మేలు.

ప్ర: కేన్సర్ నిర్ధారణకు ఏమి చేస్తారు?

జ: బ్లడ్ క్యాన్సర్‌కు రక్తపరీక్షలు, బోన్‌మారో టెస్ట్ చేస్తారు. వీటివల్ల అసాధారణంగా ఉండే బ్లడ్ కౌంట్‌లు తెలుస్తాయి. ఇతర సాలిడ్ కేన్సర్లకు ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, పెట్ స్కాన్ తీయాల్సి ఉంటుంది. అనుమానాస్పద గడ్డకు సూది పరీక్ష (ఎఫ్ఎన్ఎసి) చేస్తారు. అవసరమైతే బయాప్సీ ద్వారా కణితిని ల్యాబ్‌కు పంపిస్తారు. ఆ తర్వాత కేన్సర్ దశను (స్టేజింగ్)పెట్ లేదా సిటి స్కాన్ ద్వారా గుర్తిస్తారు. దీంతో రోగ నిర్ధారణ పూర్తవుతుంది. ఆ తరువాతది అత్యంత కీలకమైన ఘట్టం! అది చికిత్స ప్రణాళికను రూపొందించడం. దీనికోసం 'ట్యూమర్ బోర్డు' సమావేశం అవుతుంది. ఈ బోర్డులో ఆంకాలజీ సర్జన్, మెడికల్ ఆంకాలజిస్టు, రేడియేషన్ ఆంకాలజిస్టు, పాథాలజిస్టు, రేడియాలజిస్టు ఇలా వివిధ విభాగాలకు చెందిన నిపుణులు ఉంటారు. ఈ సమావేశంలో రోగి ఆరోగ్యం, కేన్సర్ దశ వీటన్నింటిని పరిశీలించి, చికిత్సకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తాం. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే చికిత్స ఒక్కో రోగికి ఒక్కో రకంగా ఉంటుంది. అందరికీ ఒకే రకంగా ఉండదు.

కేన్సర్‌కు చికిత్స అందించే పెద్ద ఆస్పత్రులలో సాధారణంగా ఈ తరహా ఏర్పాటు ఉంటుంది.

ప్ర: కేన్సర్ చికిత్సా విధానాలు వివరించండి

జ: కేన్సర్ చికిత్స మూడు ప్రధాన విభాగాలుగా ఉంటుంది,. . శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించడం, మందుల ద్వారా కేన్సర్ కణాలను చంపడం, రేడియేషన్ థెరపీ ద్వారా కేన్సర్ కణాలను నాశనం చేయడం వంటివి. కేన్సర్ స్థితిని బట్టి కొందరికి ఈ మూడు చేయవలసి రావచ్చు. మరికొందరికి ఆ అవసరం రాకపోవచ్చు. వీటితో పాటు ఇమ్యూనోథెరపీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వంటివి కూడా అందుబాటులోకి వచ్చాయి. సర్జరీలలో కూడా రోబోటిక్ సర్జరీ, మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ (తక్కువ కోత) ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు ఉన్నాయి. దశ, రోగి ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం బట్టి చికిత్స మారుతుంది. కొన్ని రకాల కేన్సర్లకు సర్జరీ అవసరం కూడా ఉండకపోవచ్చు. రెక్టల్ కేన్సర్లలో (మల ద్వార) కొన్ని రకాలకు ఇమ్యునోథెరపి ద్వారా పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉంది. వీరికి మాలిక్యులర్ టెస్ట్ చేస్తాం. దీనికి పాజిటివ్‌గా వస్తే ఇమ్యునో థెరపి ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. ప్రస్తుతం మాలిక్యులర్ బేస్‌డ్ ట్రీట్‌మెంట్ కీలకంగా మారుతోంది.

ప్ర: క్యాన్సర్ వచ్చిన భాగాన్ని పూర్తిగా తొలగించాల్సిదేనా?

జ : కాదు. ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ ఇదే. రొమ్ము క్యాన్సర్ వస్తే గతంలో దానిని పూర్తిగా తొలగించడమే మార్గమని భావించేవారు. ఇప్పుడు రొమ్మును తొలగించాల్సిన అవసరం లేదు. క్యాన్సర్ గడ్డను మాత్రమే ఇప్పుడు తొలగిస్తున్నాం. మిగిలిన రొమ్మును సర్జరీకి ముందు ఉన్న ఆకారంలోకి తీసుకువచ్చి, కాస్మటిక్ రిజల్ట్ తీసుకువచ్చి వైద్యం చేస్తున్నాం. అదే విధంగా ఊపిరితిత్తులకు క్యాన్సర్ వస్తే గతంలో ఎక్కువ భాగాన్ని తొలగించేవారు. ఇప్పుడు క్యాన్సర్ సోకిన భాగాన్ని మాత్రమే తీసివేస్తున్నాం. రెక్టల్ క్యాన్సర్లలో కూడా గతంలో పూర్తిగా పేగును తొలగించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితిమారింది. పెద్దపేగు (కొలాన్) క్యాన్సర్‌లో గతంలో మలాన్ని తీసుకువచ్చే భాగాలను బయటకు పెట్టేవారు. దీంతో చాలా మంది ఆ సర్జరీ చేసుకోవడానికి సిద్ధపడేవారు కారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. రోబోటిక్ సర్జరీ, స్టాపులర్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు అందుబాటులోకి రావడంతో 95శాతం కేసులలో అటువంటి అవసరం రావడం లేదు.

ప్ర: రోబోటిక్ సర్జరీ ప్రత్యేకత ఏమిటి?

జ: గతంలో పొట్ట పేగుకు క్యాన్సర్ వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని తెరిచి, సర్జరీ చేయాల్సివచ్చేది. ఇది రోగికి విపరీతమైన శ్రమ ఇవ్వడంతో పాటు, అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్‌కు దారి తీసేది. ఇప్పుడు కీ హోల్ సర్జరీ, రోబోటిక్ సర్జరీల వంటివి అందుబాటలోకి వచ్చాయి. రోబోటిక్ సర్జరీ అంటే అంతా రోబోలు చేస్తాయన్న అభిప్రాయం ఉంది. కానీ, అది సరికాదు. రోబోల సహాయంతో సర్జన్ చేసే శస్త్ర చికిత్స ఇది. చిన్న రంధ్రాల ద్వారా రోబోటిక్ చేతుల సాయంతో శస్త్రచికిత్స చేస్తారు. దీనిలో 3డి విజన్ ఉంటుంది. చిన్న చిన్న నరాలను కూడా పూర్తిగా చూడగలం. అందువల్ల సర్జరీలో అత్యంత ఖచ్చితత్వం వస్తుంది. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితంగా కోలుకోవడం, ఆసుపత్రి జీవితం తక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. ముఖ్యంగా పేగు, గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌లలో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు.

ప్ర: క్యాన్సర్ చికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) పాత్ర ఏమిటి?

జ: క్యాన్సర్ చికిత్సలో ఎఐ సానుకూల పాత్ర పోషిస్తోంది. రోగ నిర్ధారణలో దీని పాత్ర కీలకంగా మారుతోంది. సిటి, ఎంఆర్ఐ, పెట్ స్కాన్‌లను ఎఐతో విశ్లేషించగలుగుతున్నాం. ఫలితంగా చాలాచిన్న అంశాలను కూడా గుర్తిస్తున్నాం.

ప్ర : 4వ దశ క్యాన్సర్‌కు ఇప్పటికీ చికిత్సలేదా?

జ: క్యాన్సర్ 4వ దశలోనూ ప్రస్తుతం ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. హెచ్ఐపిఇసి సర్జరీ ద్వారా కడుపు, అండాశయ క్యాన్సర్లకు ప్రత్యేకంగా చికిత్స చేస్తున్నారు. టార్గెట్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి వైద్య విధానాలతో కొంతమంది జీవితకాలాన్ని పెంచుకోవచ్చు

ప్ర: క్యాన్సర్‌కు వ్యాక్సిన్లు ఏవైనా ఉన్నాయా?

జ : మహిళలో సర్వైకల్ (గర్భసంచి ముఖద్వార) క్యానర్ ఎక్కువగా ఉంటోంది. దీనికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణం. ఈ వైరస్‌వల్ల గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ వస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా దీని నివారణకోసం వ్యాక్సిన్‌లు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం 9 స్ట్రెయిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఇది చేయించుకోవడం వలన గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ లభిస్తుంది. అయితే, 9 సంవత్సరాల నుండి పెళ్లి చేసుకునే వయసు 21 ఏళ్లలోపు (మొదటి లైంగిక కలయికకు ముందు) గానే ఈ వ్యాక్సిన్‌ను చేయించుకోవాలి. అలా తీసుకుంటే 95 శాతం రక్షణ లభిస్తుంది. అలాగే కాలేయ క్యాన్సర్ నివారణకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉంది. ఈ రెండు వ్యాక్సిన్లను ముందస్తుగా వేయించుకోవడం ద్వారా ఆ భాగాలకు వచ్చే క్యాన్సర్‌ను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ప్ర: ప్రభుత్వ ఆస్పత్రులలో క్యాన్సర్ చికిత్సలు ఎలా ఉన్నాయి?

జ: ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయి. క్యాన్సర్ నివారణకు శిక్షణ పొందిన పలువురు నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్ఎటిసిఐ క్యాన్సర్ సెంటర్ ఉంది. అక్కడ ఆధునిక రేడియేషన్ యంత్రాలు, సిటి, పెట్ స్కాన్ సౌకర్యాలు ఉన్నాయి. ట్రైన్డ్ సర్జన్లు, మెడికల్ అంకాలజిస్టులు ఉన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం మెట్రో నగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జిల్లా కేంద్రాల్లోని అస్పత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

ప్ర: క్యాన్సర్‌కు చికిత్స అంటే ఖర్చుతో కూడుకున్నది కదా! ..?

జ: ఆర్థిక సహకారం కోరుకునే వారికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా సహకారం అందిస్తోంది. అలాగే ఇహెచ్‌ఎస్‌ను కూడా వినియోగించుకోవచ్చు. ఫండ్ రైజింగ్ చేయడం ద్వారా కొందరికి సహాయం అందుతోంది. అలాగే మా ఆస్పత్రిలో డాక్టర్లం కలిసి 'చేయూత' అనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ క్యాన్సర్లు నయం చేయగల స్థితిలో ఉండి, ఆర్థికంగా స్థోమత లేని వారికి ఆ ట్రస్ట్ ద్వారా వైద్యం చేస్తున్నాం. ఉదాహరణకు లుకేమియాతో బాధపడే చిన్నారులకు ఇలా వ్యైదం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు మన ప్రాంతంలోనే కనిపించే ఎపిఎంఎల్ అనే క్యాన్సర్‌కు ఉచితంగా చికిత్స చేస్తున్నాం.

ప్ర క్యాన్సర్ రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

జ: పొగత్రాగడం, మద్యపానం మానేయాలి. అధిక కొవ్వు, ప్రాసెస్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. 40 ఏళ్ల తర్వాత రొమ్ము, సర్వికల్ క్యాన్సర్లకోసం పాప్ స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. 50 సంవత్సరాల పురుషులు ప్రోస్టేట్, పేగు , నోటి క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సిన్లు వేయించుకోవాలి.

ప్ర : భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స ఏ దిశగా ఉంటుంది?

జవాబు: భవిష్యత్తులో మాలిక్యులర్, జెనొమిక్ మెడిసిన్ ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రానుంది. ఎఐ ఆధారిత వైద్య విధానం ద్వారా క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇమ్యూనోథెరపీ విస్తతంగా అందుబాటులోకి రానుంది. సర్వికల్ క్యాన్సర్ మాదిరిగా ఇతర క్యాన్సర్లకు కూడా వ్యాక్సిన్లు అభివద్ధి చేసే అవకాశం ఉంది.

ప్ర: చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని సంప్రదిస్తూ ఉండాలా?

జ: ఇది చాలా ముఖ్యం. క్యాన్సర్ చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. చికిత్స పూర్తయిన మొదటి సంవత్సంర ప్రతి మూడు నెలలకోసారి, రెండు, మూడు సంవత్సరాలు ప్రతి నాలుగు నెలలకోసారి. నాలుగు-ఐదు సంవత్సరాల్లో ప్రతి ఆరు నెలలకోసారి వైద్యుడ్ని రోగి కలవాల్సిఉంటుంది.

ప్ర: క్యాన్సర్ నయమైన తరువాత రోగి ఎటువంటి జీవితాన్ని గడపవచ్చు?

జ: కుటుంబ జీవితాన్ని, సాంఘీక జీవితాన్ని మాములుగా గడపవచ్చు. అన్ని రకాల పనులు చేయవచ్చు. పొగాకు నమలడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటంతో కొన్ని రకాల ఆహార నియమాలు పాటించడం మంచిది. అదే విధంగా క్యాన్సర్ వ్యాధిపైన ప్రజల్లో చైతన్యం పెంచడానికి కృషి చేయాలి. రోగులకు స్ఫూర్తిదాయకంగా వ్యవహరిస్తే బాగుంటుంది.

ఉచితంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

పింక్ బస్సుల ద్వారా మహిళల కోసం ఉచితంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం బిఎన్ కండ్రిగ పిహెచ్‌సి పరిధిలోని పుత్తేరి, గాజుల పెళ్లూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. జులై 1న బంగారుపేట, చింతగుంట, పాపమాంబాపురం, 3న జంగాలపల్లి, పారవోలు, 4న పాలంకోట, సోమసానిగుంటల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ ఉదయకుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు జి.రామ్మూర్తి, గంగయ్య, కార్యదర్శులు నాగార్జున, మీన, స్థానిక నాయకులు పార్థసారథి, రాజేంద్ర, భాస్కర్, సూపర్వైజర్ జ్యోతి, సిహెచ్‌వోలు వెంకటేశ్వర్లు, ఎం.నేత్ర, ఏఎన్ఎంలు సుజనరాణి, రేవతి, దీప పాల్గొన్నారు.

ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక ఆసుపత్రి

వి కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు ఎంపీటీ రోడ్‌లోని రంగబాబు సర్కిల్ వద్ద గల వికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అంచలంచెలుగా అభివృద్ధి చెంది ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. పలమనేరులో పుట్టి పెరిగి ఇక్కడే చదివిన ప్రముఖ ఈఎన్‌టీ స్పెషలిస్టు డాక్టర్ ఖలీలుల్లా తన సొంత ఊరికి తన చేతనైన సేవ సహాయం చేయాలనే సదుద్దేశంతో పలమనేరులోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని 2014వ సంవత్సరంలో కేవలం ఐదు పడకలతో వీకేర్ ఆసుపత్రిని ప్రారంభించారు. అతి తక్కువ సమయంలోనే డాక్టర్ ఖలీలుల్లా ప్రజల నుంచి మెండుగా మన్ననలు పొందారు. అతనే కాకుండా అతని భార్య ప్రముఖ స్త్రీల వైద్యనిపుణులు డాక్టర్ అంజుమునిషా కూడా అతి తక్కువ సమయంలోనే స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు మెరుగైన సేవలందిస్తూ ప్రజల నుండి మెరుగైన మన్ననలు పొందినారు. 2020 సంవత్సరంలో సొంత భవనంలో అధునాతనమైన వసతులతో, అత్యాధునిక పరికారలతో, చెవి, ముక్కు గొంతు. స్త్రీల గర్భ సమస్యలు,

డాక్టర్ ఖలీలుల్లా, డాక్టర్ అంజుమునిషా

సంతాన సమస్యలు మంచి అనుభవజ్ఞులైన వైద్యులచే పలమనేరు ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. 2024 సంవత్సరంలో పలమనేరులో మొట్టమొదట అత్యాధునిక ప్రయోగశాల, కంప్యూటర్‌రైస్డ్ ఆపరేషన్ థియేటర్, సంతాన సాఫల్య కేంద్రంను ప్రారంభించడం జరిగింది.

7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - రామకుప్పం: ఈనెల 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత విజయోత్సవ సంబరాలను ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలని ఏమార్పిస్ కుప్పం కో ఇంచార్జి వెంకటేష్ మాదిగ కోరారు. సోమవారం మండలంలోని గేర్నిపల్లిలో ఆయన ప్రజలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు గోవింద మాదిగ, ప్రధాన కార్యదర్శి జయప్ప మాదిగ, హరి మాదిగ, శ్రీరామ్ మాదిగ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కొత్తపల్లి గణేష్ సేవలు మరువలేనివి

39 సంవత్సరాలలో మచ్చలేని మనిషిగా ఎదిగిన ఏపీఎస్ ఆర్టీసీ ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి గణేష్

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం

తన 39 సంవత్సరాలలో మచ్చలేని మనిషిగా ఎదిగి ఏపీఎస్ ఆర్టీసీకి గౌరవం తెచ్చిన వ్యక్తి ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి గణేష్. సోమవారం చిత్తూరు ఏపీఎస్ ఆర్టీసీ కార్యాలయంలో కొత్తపల్లి గణేష్, సమరపురి ఇరువురు పదవీ విరమణ పొందారు. గణేష్ సబిత దంపతులను ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బంధువులు స్నేహితులు శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానం చేశారు. ఆయన ఏపీఎస్ఆర్టీసీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు డిపో స్క్వాడ్ ఇంచార్జ్ వసంతరావు మాట్లాడుతూ 1987లో పుత్తూరు డిపోలో కండక్టర్‌గా 26 సంవత్సరాలు సేవలందించి 2013లో

ఉద్యోగ్యోన్నతిపై అసిస్టెంట్ డిపో క్లర్కుగా ఐదు సంవత్సరాలు పనిచేసి 2018లో ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్‌గా ఏడు సంవత్సరాలు కాలంలో అతను చేసిన సేవలను గుర్తించి పలుమార్లు రివార్డులు అవార్డులు అందుకున్నారు. గణేష్ తన 39 సంవత్సరం సర్వీసులో ఆర్టీసీలో ఎన్నో సేవలు చేశారని, మంచి వ్యక్తిగా బాధ్యతగల ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారని ఇలాంటి వ్యక్తి మన అందరిలో ఉండి పదవీ విరమణ చేసి మిగిలిన విశ్రాంతి సమయాన్ని సంతోషంగా గడపాలని అన్నారు. శ్రీనివాసన్, తిరుమలయ్య, ప్రభాకర్, కుమార్, శ్రీనివాసులు, ఉదయ ప్రకాష్, అంకిత, వినయ్, లత, కృపావతి లపాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్ కళాశాల సూపరింటెండెంట్

వీరారెడ్డి పదవీవిరమణ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న వీరారెడ్డి సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పదవీవిరమణ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన గత 35 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పలువురు ఆయనకు పూలమాలలు వేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం బాలికల హాస్టల్‌లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్, ఏరు గుత్తి బాలాజీ, పలణి, చాణిక్య, అనిల్, పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ ఎక్కడ..

జిల్లా వైసిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం చిత్తూరు నియోజకవర్గంలో చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త ఎంసీ విజయానంద రెడ్డిఅధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అమలు తీరును ప్రజలకు తెలియజేసేలా యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టేలా నాటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలు మూడు నెలల్లో అమలు చేస్తామని ఏడాదికావస్తున్న నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ఇలా అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ బూటక హామీలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు నూతనంగా యాప్ ను రూపొందించి ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వ తీరును వివరించనున్నట్లు తెలిపారు.

టిటిడి ఛైర్మన్‌ను కలసిన ఓఆర్ఐ డైరక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్

తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గౌరవ్ బి.ఆర్.నాయుడుని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు కలిశారు. సంస్థలో వున్న అరుదైన తాళపత్రాలను గురించి వారికి వివరించారు. సంస్థ దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిందని, ఇందులో 16 వేల తాళపత్ర గ్రంథాలు వున్నాయని, వాటిని తిలకించడానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. అందుకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. జూలై నెలలో ఒకరోజు సంస్థను పరిశీలిస్తానని, తితిదే ఆధ్వర్యంలో ప్రాచ్య పరిశోధన సంస్థ గతంలో వుండేదని, ప్రస్తుతం విశ్వవిద్యాలయానికి గ్రాంటు ఇస్తున్న విషయాన్ని కూడా వారు గుర్తు చేశారు. కాగా సంస్థ ప్రచురించిన జర్నల్స్, వాల్మీకి చరిత్ర, పెద తిరుమలాచార్యుల భగవద్గీత గ్రంథాలను వారికి డైరెక్టర్ అందజేశారు.

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు

3న కృత్రిమ అవయవాల పంపిణీ: డీఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్

భారత ప్రభుత్వ సంస్థ అలింకో సహకారంతో జిల్లా వ్యాప్తంగా జూలై 3వ తేదీన విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు కృత్రిమ అవయవాల పంపిణీ కేంద్ర మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని డిఆర్ఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ముందస్తు ఏర్పాటలో భాగంగా సోమవారం జిల్లా సచివాలయంలోగల డిఆర్ఓ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వికలాంగులు, వయోవృద్ధులకు ఉపకరణాల సహాయ సాధనాల పంపిణీపై ఏఎస్‌పి, ఆర్డిఓ, అర్బన్ తహశీల్దార్, డిజెబులిటీ వెల్ఫేర్ ఏడి, డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్, డీఈవో, పీడీ డిఆర్డిఏ, మునిసిపల్ కమిషనర్ చిత్తూరు, పీడీ మెప్మ, డిపిఓ, జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లా పర్యటక శాఖాధికారి, జడ్పీ సీఈవో, ఫుడ్ సేఫ్టీ అధికారి, డిడిఐ అండ్ పిఆర్, ఎస్ ఈ ఏపీఎస్పీడీసీఎల్, డిపి టిఓ ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... భారత ప్రభుత్వంచే జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల మూడవ తేదీన జిల్లా కేంద్రంలో గల పివికేన్ కళాశాలలో పంపిణీ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి సామాజిక న్యాయం సాధికారత మంత్రి రాందాస్ అథాలే, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా ఎంపి, జిల్లా కలెక్టర్ మరియు ఎంఎల్ఏ లు విచ్చేయుచున్నారని తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభవంతులకు ఇబ్బందులు తలంచకుండా పివికెఎన్ గ్రౌండ్‌లో స్టాల్స్ నిర్వహించి ప్రతి స్టాలు వద్ద దివ్యాంగులు, వయోవృద్ధులకు వీల్చైర్స్, భోజనం, నీరు సదుపాయాలు ఉంటాయని, మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆయా శాఖల అధికారులకు తెలిపారు.

వైద్యసేవలో ముందడుగు

ఐవిఎఫ్ ఏర్పాటు ఘనత రామలక్ష్మి నర్సింగ్ హోమ్ దే...

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరులో మొట్టమొదటి ఐవిఎఫ్ కేంద్రాన్ని డాక్టర్ పి.రోజా ప్రియ డాక్టర్ రామలక్ష్మి నర్సింగ్ హోంలో విజయవంతంగా ప్రారంభించారు. 1982లో డాక్టర్ రామలక్ష్మమ్మచే స్థాపించబడిన ఈ ఆసుపత్రి, అప్పటి నుంచి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందిస్తూ వస్తోంది. ఇప్పుడు, డాక్టర్ పి.రోజా ప్రియ ఆధ్వర్యంలో అత్యాధునిక ఐవిఎఫ్ చికిత్సలు అందుబాటులోకి రావడంతో, సంతానలేమితో బాధపడుతున్న ఎంతో మందికి కొత్త ఆశ చిగురించింది. ఈ కేంద్రం విజయవంతంగా నడుస్తోంది, అనేక మంది దంపతుల కలలను నిజం చేస్తోంది. డాక్టర్ రామలక్ష్మి నర్సింగ్ హోం వైద్యసేవల్లో ఒక మైలురాయిని అధిగమించి, చిత్తూరులో అత్యుత్తమ వైద్యసేవలను అందించడంలో తన నిబద్ధతను చాటుకుంది.

అత్యాధునిక లేజర్ చికిత్సలతో సంపూర్ణ ఉపశమనం డాక్టర్ సి.నిరంజన్ రెడ్డిచిత్తూరులోని డాక్టర్ రామలక్ష్మి నర్సింగ్ హోంలో ప్రముఖ వైద్యులు డాక్టర సి.నిరంజన్ రెడ్డి అత్యాధునిక లేజర్ చికిత్సలను అందిస్తున్నారు. హెర్నియా, పైల్స్ (మొలలు), ఫిస్టులా (భగంధరం), అపెండిక్స్, పిత్తాశయ రాళ్లు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లేజర్ చికిత్సల ద్వారా సమర్థవంతమైన, నొప్పి లేని పరిష్కారాలను అందిస్తున్నారు. సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే, లేజర్ చికిత్సలు తక్కువ కోత, తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, తక్కువ ఆసుపత్రిలో బస, వేగవంతంగా కోలుకోవడానికి సహాయపడతాయి. డాక్టర్ సి.నిరంజన్ రెడ్డి అనుభవజ్ఞులైన బందం, ఆధునిక వైద్యపరికరాలతో, రోగులకు అత్యుత్తమ సేవలను అందిస్తూ వారు త్వరగా సాధారణ జీవనశైలికి తిరిగి రావడానికి తోడ్పడుతున్నారు. మీ ఆరోగ్య సమస్యలకు ఆధునిక సురక్షితమైన పరిష్కారం కోసం రామలక్ష్మి నర్సింగ్‌హోమ్‌ను సంప్రదించగలరు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..
మనోరమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
11-138, సుందరయ్య వీధి, శబరి కాంప్లెక్స్ ఎదురుగా, చిత్తూరు - 517 001
డా॥ కె. నోబుల్ రావ్, MBBS., MD.,
జనరల్ మెడిసిన్ (రుయా), ఎక్స్ రెసిడెంట్, ఎయిమ్స్, న్యూఢిల్లీ
నేషనల్ డ్రగ్ డిపెండెంట్స్ & ట్రీట్‌మెంట్ సెంటర్, ఉత్తరప్రదేశ్ లో అనుభవజ్ఞులు
ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్యం అందించేందుకు
ఇప్పుడు మన చిత్తూరులో నూతన హాస్పిటల్‌ను ప్రారంభించారు.
చిత్తూరులో మొట్టమొదటి 24 గం॥లు అందుబాటులో గల ఆసుపత్రి
24/7 Emergency Services
20 బెడ్లు మరియు ఐసియు సౌకర్యం కలదు
ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు : 08572 - 350039, 96529 41867

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైద్యాధికారులకు,
తోటి వైద్యులకు, సిబ్బందికి ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు.
ఆరోగ్య సూత్రాలను పాటించండి. జీవితాంతం ఆరోగ్యంగా ఉండండి.
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్ కె.అరుణ్‌కుమార్, యం.బి.బి.యస్
తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -1
బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.
డాక్టర్ వై.పద్మావతి, యం.బి.బి.యస్
తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -2
బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ...
ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తెలుపుతూ... మీ...
డా॥ టి. మురళి, MBBS.,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
పెద్దపంజాణి (మం), చిత్తూరు జిల్లా.

జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైద్యాధికారులకు,
తోటి వైద్యులకు, సిబ్బందికి ఇవే
మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు.
డా॥ సుధారాణి, యం.బి.బి. యస్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
కొలమాసినపల్లి,
పలమనేరు రూరల్, చిత్తూరు జిల్లా.
డా॥ అనోఖి, యం.బి.బి. యస్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
కొలమాసినపల్లి,
పలమనేరు రూరల్, చిత్తూరు జిల్లా.
డా॥ శ్రీనివాసులు, యం.బి.బి. యస్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.
డా॥ మల్లికార్జున రెడ్డి, యం.బి.బి. యస్
పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.
డా॥ లహరి, యం.బి.బి.యస్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.
డా॥ సర్తాజ్, యం.బి.బి. యస్
పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.

ప్రాణాలను కాపాడటానికి ఎల్లప్పుడూ రెడీగా
ఉండేవారే మన వైద్యులు...!
వైద్యులందరికీ
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
శ్రీ. పి.నరసింహ ప్రసాద్, బి.టెక్.,
కమీషనర్
డా॥పి.లోకేష్,
బి.టెక్., యం.బి.బి.యస్, యం.బి.ఎ
మున్సిపల్ హెల్త్ ఆఫీసర్,
రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్ & డెత్
చిత్తూరు నగరపాలక సంస్థ

డా॥ తమీమ్ ఖాన్ MBBS.,
ఎ.కె.హాస్పిటల్ - వి.కోట
లైన్స్‌క్లబ్ అధ్యక్షులు - వి.కోట
వైస్ - ఎం.పి.పి. - వి.కోట మండలం
డా॥ సయ్యద్ అహ్బద్ M.S.,
తండ్రి సయ్యద్ సాదిక్
తల్లి సాజదా బేగం- ఖాజీపేట వి.కోట
డా॥ఎ.మీనాక్షి MBBS.,
మెడికల్ ఆఫీసర్ - చిత్తూరు
తల్లిదండ్రులు ఆండెప్ప - శామలమ్మ, వి.కోట
డాక్టర్స్ డే - శుభాకాంక్షలతో
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ...
ప్రజలకు తమ సేవలను అందిస్తూ....
వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్న వైద్యులందరికి
డాక్టర్స్ - డే
శుభాకాంక్షలు
రెడ్డెప్ప.,
ప్రొ॥ కుమిదిని మెడికల్స్,
వేదా డెంటల్ కేర్,
అమృతా హాస్పిటల్
- వి.కోట.